




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
డిసెంబరు 19, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## భారత్ ఆర్థికంగా పురోగమిస్తోంది..

ఒమన్‌లో భారతీయ విద్యార్థులతో మోడీ సంభాషణ

ఒమన్‌తో భారత బంధం బలోపేతం అయింది

ఒమన్‌లో భారతీయ విద్యార్థులతో మోడీ సంభాషణ



## “జి రామ్ జి” వివాదం.. బెంగాల్ స్కీమ్‌కు మహాత్మా గాంధీ పేరు

కేంద్రం, ప్రతిపక్షాల మధ్య ‘జి రామ్ జి’ చట్టం..

ఉపాధి హామీ చట్టంలో మహాత్మా పేరు తీసేశారని ప్రతిపక్షాల ఆగ్రహం..

బెంగాల్ పథకానికి “మహాత్మా గాంధీ” పేరు పెడతామన్న మమతా బెనర్జీ..

# రాష్ట్ర ఆర్థిక విధానాలు భేష్

### ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

### సీఎం రేవంత్‌రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ



హైదరాబాద్: రాష్ట్రంలో అనుసరిస్తున్న ఆర్థిక విధానాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా ప్రశంసించారు. ఆర్థిక క్రమశిక్షణతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమతుల్యంగా అమలు చేస్తున్న తీరు ఆదర్శ నీయంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) బోర్డ్ మీటింగ్‌కు హాజరయ్యేందుకు గురువారం హైదరాబాద్‌కు వచ్చిన ఆయన జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్థిక విధానాలు, సంస్కరణలపై విస్తృతంగా చర్చించారు. బ్యాంకింగ్ వ్యవస్థ మరింత పారదర్శకంగా ఉండాలన్న అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన కీలక సంస్కరణలను వివరించారు. ముఖ్యంగా విద్యుత్ రంగంలో చేపడుతున్న సంస్కరణలు, మూడో డిస్కం ఏర్పాటు ప్రతిపాదన, విద్యుత్ సరఫరా వ్యవస్థను

(మిగతా 2వ పేజీలో)



## పంచాయతీ ఫలితాలతో
# గులాబీ జోరు

### బీఆర్ఎస్‌కు తిరుగులేని విజయం: కేటీఆర్

### కేసీఆర్‌ను సీఎం చేసే వరకు విశ్రమించొద్దు

### అసెంబ్లీ గెలుపునకు భువనగిరి నుంచే పునాది

### కాంగ్రెస్ వికృత రాజకీయాలపై తీవ్ర విమర్శలు

యాదాద్రి భువనగిరి, డిసెంబరు 19 : పంచాయతీ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్‌కు తిరుగులేని విజయాన్ని అందించాయని, ఇదే జోరుతో రానున్న ప్రతి ఎన్నికలోనూ గెలుపు సాధించాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. పార్టీ అధినేత కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసే వరకు శ్రేణులు విశ్రమించరాదన్నారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో గులాబీ పార్టీకి మళ్లీ పూర్వ వైభవం వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయంలో

(మిగతా 2వ పేజీలో)



# ఏనాటికైనా సత్యమే గెలుస్తుంది

### నేషనల్ హెరాల్డ్ కేసులో గాంధీ కుటుంబాన్ని వేధించే కుట్ర: మీనాక్షి నటరాజన్

### రాహుల్, సోనియాలపై అక్రమ కేసులు బీజేపీ రాజకీయ వేధింపులే: మహేశ్‌గౌడ్

### బీజేపీ కార్యాలయం వద్ద నిరసనకు కాంగ్రెస్ యత్నం.. అడ్డుకున్న పోలీసులు

హైదరాబాద్: నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో బీజేపీ రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతోందని తాము ఎప్పటినుంచో చెబుతున్న మాటలు నిజమయ్యాయని ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ తీవ్రంగా విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో చార్జిషీట్‌ను ఢిల్లీ కోర్టు కొట్టేసిన నేపథ్యంలో గురువారం బీజేపీ కార్యాలయం వద్ద నిరసనకు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ప్రయత్నించాయి. గాంధీభవన్ నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయం వరకు కాంగ్రెస్ నిరసన ర్యాలీ నిర్వహించేందుకు చేసిన యత్నాన్ని పోలీసులు గాంధీభవన్ వద్ద అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్

(మిగతా 2వ పేజీలో)

# 2029 కూడా కాంగ్రెస్‌దే!

### పంచాయతీ తీర్పే అసెంబ్లీకి దిశానిర్దేశం: సీఎం రేవంత్‌రెడ్డి

### కాంగ్రెస్‌కు 2/3 మెజారిటీ ఖాయం.. ప్రతిపక్షానికి మూడో వంతే

### 66 శాతం పంచాయతీలు కాంగ్రెస్ కైవసం

### 94 అసెంబ్లీ స్థానాల్లో 87 చోట్ల ఆధిక్యం



హైదరాబాద్, డిసెంబరు 19 : పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పే 2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ పునరావృతం అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ 12,702 పంచాయతీల్లో 7,527 చోట్ల ప్రత్యక్షంగా మద్దతిచ్చిన అభ్యర్థులను గెలిపించుకోగా, మరో 808 చోట్ల రెబల్ అభ్యర్థులు విజయం సాధించారని తెలిపారు. ఈ విధంగా మొత్తం 8,335 పంచాయతీలు, అంటే

(మిగతా 2వ పేజీలో)

# చలితో గజగజ

## తెలంగాణలో 3 రోజులు కోల్డ్ వేవ్



ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి.. రాష్ట్రంలో పెరిగిన చలి

రాష్ట్రాన్ని కమ్మేసిన చలిగాలులు

మూడు రోజులు చలి పట్టు.. సాధారణం కంటే తక్కువ ఉష్ణోగ్రతలు

తెలంగాణలో చలి హెచ్చరిక.. ఉత్తర జిల్లాల్లో తీవ్రత

# తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికల్లో భారీ మెజారిటీ సంస్థానే!

**రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి**
**రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ కి సన్మానం**
**మెజారిటీకి గిఫ్టుగా గ్రామానికి 3 కోట్ల**
**నిధులు మంజూరు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామంలో నిన్న మూడో విడత సర్పంచ్ ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థికి 4,427 ఓట్లు, బిఆర్ఎస్ బిజెపి అభ్యర్థికి1,400 ఓట్లు వచ్చాయి, దింతో 3,027 ఓట్ల మెజార్టీతో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి-లింగస్వామి తెలంగాణ రాష్ట్రంలోని భారీ మెజారిటీతో తెలంగాణ ప్రభుత్వం దృష్టి సంస్థాన్ నారాయణపురం వైపు మళ్ళింది, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచిని సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది, సన్మానం తో పాటు గ్రామ అభివృద్ధికి 3 కోట్ల రూపాయల నిధుల గ్రామానికి మంజూరు చేస్తున్నట్లు పలువురు కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుస్తుంది,

# పోరాడి సాధించుకున్న కుషాయిగూడ డివిజన్

**ఫలించిన ఐక్య పోరాటం.. అన్ని పార్టీలు,స్థానికుల కృషి ఫలితం**
**తప్పుదారి పట్టిస్తున్న బొంతుకు బుద్ధి చెబుతాం**
**కలెక్షన్ల రా రాణి బొంతు శ్రీదేవి**




కాప్రా, వార్త మిర్రర్, డిసెంబర్ 18 : జిహెచ్ఎంసి 16వ డివిజన్ కుషాయిగూడ పేరు దాదాపు ఖరారు అయింది. కుషాయిగూడ 16 వ డివిజన్ ఏర్పాటు పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.జిహెచ్ఎంసి డివిజన్ ల పునర్విభజన ప్రకటన వెలువడిన రోజు నుంచి కుషాయిగూడ కాలనీల కుటుంబాలు చేసిన ఆందోళనలతో డివిజన్ ఏర్పాటు దాదాపు ఖరారు అయిన సందర్భంగా గురువారం కుషాయిగూడ బస్ స్టాండ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులు మాట్లాడారు. ఐదారు రోజులపాటు మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రజా ప్రతినిధులు నాయకులు చేసిన పోరాట ఫలితమే 16వ డివిజన్ గా కుషాయిగూడ పేరు అని ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి అన్నారు. కుషాయిగూడ ప్రాంతం అంటే ఒక బ్రాండ్ అని, కుషాయిగూడ పేరుతో ఎన్నో సంస్థలు ఉన్నాయన్నారు. డిలిమిటేషన్లో మొదటగా చక్రిపురం డివిజన్ పేరు ప్రకటించటంతో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వచ్చిందని వారు వివరించారు. స్థానికులంతా పెద్ద ఎత్తున పోరాటం చేస్తే స్థానిక కార్పొరేటర్ ఏమాత్రం మద్దతు తెలుపకుండా కుట్రలు కుతంత్రాలు చేసి ఇప్పుడంతా తానే చేశానని చెప్పడం సిగ్గుచేటు అని విమర్శించారు. స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి వ్యవహార శైలి పై స్థానికులు కక్కారు. చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కలెక్షన్ల రా రాణి అని బొంతు శ్రీదేవి అని బాధితులు వేదికపై వారి గోడును వెల్లబోసుకున్నారు.80 గజాల స్థలంలో ఇల్లు కట్టుకుంటున్న గుడిలో అర్చకత్వం నిర్వహించే పురోహితులను సైతం వదలకుండా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి లక్షల రూపాయలు కప్పం రూపంలో వసూలు చేశారన్నారు.లక్ష్మీనరసింహ కాలనీలో ఇల్లు కట్టుకుంటున్న పేద యాదవ కుటుంబం తన కులానికి చెందిన వ్యక్తినని కూడా చూడకుండా అతని నుంచి కూడా దాదాపు 70 వేల రూపాయలు వసూలు చేశారన్నారు. ఎమ్మెల్యే సైతం చెప్పినా సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకుంటే బొంతు శ్రీదేవికి పదివేల రూపాయలు ఇస్తే గాని ఫైల్ మూమెంట్ కాలేదని ఇందిరా నగర్ కాలనీ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు సారా అనిల్ ముదిరాజ్ విమర్శించారు. ఎన్నికల సందర్భంగా శివ సాయి నగర్ కాలనీ లోని సాయిబాబా దేవాలయ అభివృద్ధి కోసం 15 లక్షల రూపాయలు చెక్కును ఇచ్చి గెలిచిన తర్వాత మాట నేటికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని చర్లపల్లి అధ్యక్షుడు ఎంపల్లి పద్మా రెడ్డి వేదికపై ధ్వజమెత్తారు. డివిజన్లో జరిగిన ప్రతి నిర్మాణం వద్ద కార్పోరేటర్ బొంతు శ్రీదేవి అనుచరులు వసూళ్లకు పాల్పడిన తీరని బాధితులు వివరించారు. ఇకనైనా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కుట్రలు కుతంత్రాలు చేయడం మానేయకపోతే రేపటి నుంచి కుషాయిగూడ కాలనీలలో చాయిపే చర్చ కార్యక్రమంతో ముందుకు సాగుతూ ఆమె అవినీతి బండారాన్ని సాక్షాధారాలతో బయటపెడతామని స్థానికులు నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్, చల్లా ప్రభాకర్, పాండాల శివకుమార్ గౌడ్, నాగార్జున నగర్ అధ్యక్షులు యావపురం రవి, సారా అనిల్ ముదిరాజ్, వైష్ణవి ఎంక్లేవ్ అధ్యక్షులు గంప కృష్ణ, సాయి నగర్ అధ్యక్షులు సారా వినోద్ ముదిరాజ్, జనార్ధన్ పిట్టల రాజు వాసుదేవ్ ఎస్ ఏ రహీం తదితరులు పాల్గొన్నారు.

## చలితో గజగజ

శుక్రవారం నుంచి ఆదివారం వరకు గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు సగటున 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గనున్నట్లు అధికారులు తెలిపారు. గురువారం రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో నమోదైన ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే, మహబూబ్‌నగర్‌లో గరిష్టంగా 33.1 డిగ్రీల సెల్సియస్ నమోదవగా, ఆదిలాబాద్‌లో కనిష్టంగా 7.7 డిగ్రీల సెల్సియస్ నమోదు అయ్యింది. చాలా ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఇప్పటికే 3 డిగ్రీల సెల్సియస్ తక్కువగా ఉండగా, వచ్చే మూడు రోజులు ఈ తేడా 4 డిగ్రీల వరకు ఉండొచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. రాష్ట్రానికి తూర్పు, ఈశాన్య దిశల నుంచి తక్కువ ఎత్తులో వీస్తున్న గాలుల ప్రభావంతో చలిగాలుల తీవ్రత పెరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కారణంగా ముఖ్యంగా ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో రాత్రి వేళ తీవ్ర చలి, పగటి పూట పొగమంచు పరిస్థితులు కనిపించే అవకాశం ఉందన్నారు. ఆదిలాబాద్, కుమ్రుంభీం ఆసిఫాబాద్, సంగారెడ్డి, మెదక్, మంచిర్యాల, వరంగల్, హనుమకొండ, వికారాబాద్, కామారెడ్డి జిల్లాల్లో చలి ప్రభావం మరింత ఎక్కువగా ఉండనున్నట్లు వెల్లడించారు. మండలాల వారీగా రాష్ట్ర ప్రణాళిక శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, కుమ్రుంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో అత్యల్పంగా 5.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 6.4 డిగ్రీలు, రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో 6.5 డిగ్రీలు, ఆదిలాబాద్ జిల్లా భీమాపూర్‌లో 7.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో వృద్ధులు, చిన్నారులు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. ముఖ్యంగా ఉదయం, రాత్రి వేళల్లో బయటకు వెళ్లే సమయంలో రక్షణ చర్యలు పాటించాలని హెచ్చరించింది.

## "జి రామ్ జి" వివాదం.. బెంగాల్ స్కీమ్‌కు మహాత్మాగాంధీ పేరు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం కొత్తగా "వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అజీవక మిషన్ గ్రామీణ్ చట్టం, 2025ను తీసుకురావడంపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మహాత్మా గాంధీ పేరును ఉద్దేశపూర్వకంగా బీజేపీ తొలగిస్తోందని, గాంధీ అంటే బీజేపీకి పడదని ఆరోపిస్తున్నాయి. ఈ పేరు మార్పు వివాదం కొనసాగున్న వేళ, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, రాష్ట్రంలో అమలు చేస్తున్న ఒక పథకానికి మహాత్మా గాంధీ పేరును పెడుతున్నట్లు ప్రకటించారు. కర్మశ్రీ పథకానికి మహాత్మా గాంధీ పేరు పెట్టడానికి రాష్ట్ర క్యాబినెట్‌లో ఒక బిల్లును తీసుకువస్తుందని అన్నారు. గురువారం కోల్‌కతాలో జరిగిన ఒక కార్యక్రమంలో మమత మాట్లాడుతూ.. "గాంధీజీ పేరు తొలగించడం నాకు తీవ్ర సిగ్గుచేటు. MGNREGA నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించే బిల్లును ప్రవేశపెట్టారు. మనం ఇప్పుడు జాతిపితను కూడా మర్చిపోతున్నామా?. అందుకే మేము మా కర్మశ్రీ పథకానికి మహాత్మా గాంధీ పేరు పెట్టాలని నిర్ణయించుకున్నాము. మేము గౌరవం తప్ప మరేమీ కోరుకోవడం లేదు. మహాత్మా గాంధీని ఎలా గౌరవించాలో కొందరికి తెలియకపోతే, నిజమైన గౌరవం అంటే ఏమిటో మేము చూపిస్తాము." అని అన్నారు.





## భారత్ ఆర్థికంగా పురోగమిస్తోంది..

ప్రపంచంలో భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధాని మోడీ అన్నారు. ఒమన్ పర్యటనలో భాగంగా భారతీయ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మైత్రిపర్వ్‌లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ప్రపంచం ఆర్థిక వ్యవస్థపై అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో.. పెద్ద ఆర్థిక వ్యవస్థలు కూడా కనీస వృద్ధిని సాధించేందుకు ఇబ్బంది పడ్డాయన్నారు. ఇలాంటి తరుణంలో భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందడం గొప్ప విషయం అన్నారు. ఇరుదేశాల మధ్య మైత్రి బంధం బలోపేతం అయిందన్నారు. అంతక ముందు మస్కట్‌లో భారత్-ఒమన్ వ్యాపార సదస్సులో ప్రధాని మోడీ ప్రసంగించారు. "మన సంబంధం విశ్వాసం అనే పునాదిపై నిర్మించబడింది. స్నేహం అనే బలంపై ముందుకు సాగింది. కాలక్రమేణా అది మరింత బలపడింది. నేడు మన దౌత్య సంబంధాలు ఏర్పడి 70 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఇది కేవలం 70 సంవత్సరాల వేడుక మాత్రమే కాదు. ఇది ఒక మైలురాయి. మన శతాబ్దాల వారసత్వాన్ని ఒక సుసంపన్నమైన భవిష్యత్తు వైపు తీసుకువెళ్లాలి." అని మోడీ ఆకాంక్షించారు. "సముద్రం రెండు చివర్ల చాలా దూరంలో ఉంటాయని.. అయితే అరేబియా సముద్రం మాండవి.. మస్కట్‌ల మధ్య ఒక బలమైన వారధిగా నిలిచింది. ఈ వారధి మన సంబంధాలను.. సంస్కృతిని, ఆర్థిక వ్యవవస్థను బలోపేతం చేసింది. ఈరోజు పూర్తి విశ్వాసంతో చెప్పగలం. సముద్రపు అలలు.. వాతావరణం మారినప్పటికీ.. భారతదేశం-ఒమన్ మధ్య స్నేహం ప్రతి అలతో పాటు మరింత బలపడుతోంది." అని అన్నారు. మూడు దేశాల పర్యటన కోసం ప్రధాని మోడీ సోమవారం జోర్డాన్ వెళ్లారు. అక్కడ అపూర్వ స్వాగతం లభించింది. అనంతరం ఇథియోపియాకు వెళ్లారు. అక్కడ కూడా గౌరవ మర్యాదలు దక్కాయి. ప్రస్తుతం ఒమన్‌లో పర్యటిస్తున్నారు. మూడు దేశాల మధ్య బలమైన వాణిజ్య ఒప్పందాలు జరిగాయి. అమెరికా, చైనా తర్వాత మూడో అతిపెద్ద వాణిజ్య ఒప్పందం ఇదే కావడం విశేషం.బుధవారం ఒమన్ చేరుకోగానే ఉప ప్రధాని సయ్యిబ్ షిహాబ్ బిన్ తారిక్ అల్ సయిద్‌తో మోడీ సమావేశమై పలు ద్వైపాక్షిక, ప్రాంతీయ అంశాలపై చర్చించారు. ఇరు దేశాల మధ్య ఉన్న మైత్రీ బంధాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా సమాలోచనలు జరిపారు. భారత్-ఒమన్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లవుతుండటాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఓ ఎగ్జిబిషన్‌ను మోడీ తిలకించారు.

## రాష్ట్ర ఆర్థిక విధానాలు భేష్

మరింత సమర్థవంతంగా మార్చే చర్యలను ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచే దిశగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, పునరుత్పాదక శక్తి రంగంలో పెట్టుబడులను ఆకర్షించే విధానాలను కూడా తెలియజేశారు. కాగా, బడ్స్ యాక్ట్‌ను నోటిఫై చేయాలని ఆర్‌బీఐ గవర్నర్ మల్హోత్రా ముఖ్యమంత్రిని కోరారు. రాష్ట్రం మరిన్ని సంస్కరణలు, వినూత్న ప్రణాళికలతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ (యూఎల్ఐ) అంశంలో ఆర్‌బీఐ తీసుకుంటున్న చొరవను సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ, ప్రైవేటు డిపాజిట్లకు సంబంధించిన క్లెయిమ్ క్యాంపెయినింగ్ కార్యక్రమాలపై కూడా వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ శేషాద్రి, ఫైనాన్స్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్‌బీఐ హైదరాబాద్ రీజినల్ డైరెక్టర్ చిన్మోయ్ కుమార్, జనరల్ మేనేజర్లు మేజర్ యశ్పాల్ చరణ్, ఎస్. పాణిగ్రాహి తదితరులు పాల్గొన్నారు.

## బార్ కౌన్సిల్‌లో మహిళలకు 30% కోటా



న్యూఢిల్లీ: తెలుగు రాష్ట్రాల మహిళా న్యాయ వాదులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పిస్తూ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణ, ఏపీ బార్ కౌన్సిళ్లలో మహిళలకు 30 శాతం రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేయాల్సిందేనని తేల్చిచెప్పింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం గురువారం ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నోటిఫికేషన్‌లోనే ఈ రిజర్వేషన్ అంశాన్ని స్పష్టంగా పొందుపరచాలని కోర్టు ఆదేశించింది. దేశవ్యాప్తంగా బార్ కౌన్సిళ్లలో మహిళలకు 1/3 వంతు ప్రాతినిధ్యం కోరుతూ న్యాయవాది యోగమయ, మరికొందరు దాఖలు చేసిన పిటిషన్లపై ఈ నెల 8న కోర్టు తీర్పునిచ్చింది. ఎన్నికల ప్రక్రియ మొదలుకాని చోట 30 శాతం సీట్లు మహిళలకు కేటాయించాలని సూచించింది. ఏపీ, తెలంగాణలో ఎన్నికల ప్రక్రియ మొదలైందని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. తెలుగు రాష్ట్రాల్లో ఇంకా నోటిఫికేషన్ విడుదల కాలేదని, కాబట్టి ఇక్కడ కూడా మహిళా రిజర్వేషన్లు వర్తింపజేయాలని కోరుతూ సునీత, సుభాషిణి గుడిమల్ల సహా మరికొందరు మళ్లీ సుప్రీంను ఆశ్రయించారు. వారి పిటిషన్లను సీజేఐ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం విచారించి, పిటిషనర్ల వాదనతో ఏకీభవించింది. విచారణ సందర్భంగా తెలంగాణలో నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందని సీజేఐ ప్రశ్నించగా.. శుక్రవారమే వస్తుందని న్యాయవాదులు బదులిచ్చారు. దీనిపై స్పందించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్.. 'తెలంగాణ ఒక ప్రగతిశీల రాష్ట్రం. అక్కడ మహిళా రిజర్వేషన్ల అమలులో ఎటువంటి ఇబ్బంది ఉండకూడదు'అని వ్యాఖ్యానించారు. తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మహిళలకు 30 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నోటిఫికేషన్ ఇవ్వాలని ఆదేశించారు.



## మహితపూర్ లో 4 మిని ట్రాన్స్ఫర్మార్లు ప్రారంభించిన నూతన సర్పంచ్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 18

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైహితాపూర్ గ్రామంలో విద్యుత్ సమస్య(లో ఓల్టేజ్)తో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా ఇట్టి సమస్య గురించి మాజీ మంత్రి జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి విద్యుత్ శాఖ అధికారులతో సమస్య గురించి మాట్లాడగా వెను వెంటనే మైహితాపూర్ గ్రామమునకు నాలుగు మినీ ట్రాన్స్ఫార్మర్లు ( డి టి ఆర్) మంజూరు చేయించినారు. గ్రామంలో విద్యుత్ సమస్యను తీర్చడానికి ట్రాన్స్ఫార్మర్లు మంజూరు ఇప్పించినందుకు నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామస్తులు వారికి ధన్యవాదములు తెలిపారు. మంజూరు కాబడిన ట్రాన్స్ఫార్మర్లు గురువారం రోజు బుడగ జంగాల కాలనీ, ఒకటవ వార్డు, మూడవ వార్డు, పదకొండవ వార్డులో బిగించగా నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్, వార్డు సభ్యులు అలాగే బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గోపి రాజిరెడ్డి చే విద్యుత్ అధికారుల సమక్షంలో ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ తలారి నాగమణి రాజేష్, విద్యుత్ శాఖ ఏఈ నవీన్, వార్డు సభ్యులు భూష గంగ మల్లయ్య, అనుమల్ల రమ, బొమ్మెన లక్ష్మి, కొల్ల ప్రమీల, లత, లింగంపల్లి లక్ష్మణ్ కాగా భవాని, వేణు, బుచ్చిరెడ్డి, లక్ష్మణ్, సాయి, గంగారం, అనుమల్ల సత్యనారాయణ, మహేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



### శ్రీరామా హిల్స్ కాలనీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి 1,50,000 విరాళం అందించిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి

ఎల్బీనగర్ 18 డిసెంబర్మన్సూరాబాద్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జక్కిడి రఘువీర్ రెడ్డి డివిజన్ పరిధిలోని శ్రీరామా హిల్స్ కాలనీలో పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి తన జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున 1,50,000 వేల రూపాయలు విరాళం అందించారు.ఎన్నో సంవత్సరాలుగా కాలనీ వాసుల కళగా ఉన్న ఈ ఆలయ నిర్మాణం ప్రస్తుతం కార్యరూపం దాల్చు కోవడం, అందులో తాను భాగస్వామ్యుడిని అవ్వడం ఎంతో సంతోషాన్నిస్తుందని ఆయన అన్నారు. ఇందుకు కారణం అయిన ఆలయ ట్రస్ట్ వారికి, కాలనీ సంక్షేమ సంఘానికి, కాలనీ పెద్దలకు, నివాసులకు, ప్రతీ ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ హిల్స్ కాలనీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు రాజశేఖర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వేమా రెడ్డి, రాజయ్య, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో బిఆర్ఎస్ గ్రామ సర్పంచ్

### జిల్లా పర్యటనలో కేటీఆర్ ఉండగానే కాంగ్రెస్ లో చేరిన గ్రామ సర్పంచ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో చేరిక, యాదాద్రి జిల్లాలో సర్పంచ్ గా గెలిచిన బిఆర్ఎస్ సర్పంచులకు సన్మాన కార్యక్రమానికి వచ్చిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జిల్లా పర్యటనలో ఉండగానే కాంగ్రెస్ లో చేరిన హనుమపురం గ్రామ సర్పంచ్ నాగపురి సువర్ణ కృష్ణ, జిల్లాలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది



### నూతన సర్పంచ్ కు హనుమాన్ భజన మండలి ఘనంగా సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 18

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో స్థానిక రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు అంగడి భువనేశ్వర్ ఆధ్వర్యంలో మాస శివరాత్రి ఘనంగా నిర్వహించారు. అనువంశిక ధర్మకర్తలు నామని శేఖర్, లక్ష్మీ నరసయ్యలు కలిసి నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్ గౌతమి వెంకటేష్, ఉప సర్పంచ్ గురులింగం వినయ్ కుమార్, వార్డ్ మెంబర్లు బర్ల చంద్రశేఖర్, రాజ్ కుమార్, మందుల రాధ, అత్తినేని వనిత , సుతారీ రోజా లను ఘనంగా సన్మానించారు. ఈ భాగంలో 8 వ వార్డ్ మెంబర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ మాస శివరాత్రి సందర్భంగా శివలింగానికి రుద్రాభిషేకం చేయడం ద్వారా కోరిన కోరికలు నెరవేరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భజన మండలి అధ్యక్షులు చిట్యాల భూమయ్య, దామోదర్, మల్లేశం శేఖర్, హనుమాన్ భజన మండలి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్‌ని సన్మానించి జ్ఞాపికను అందించిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి మాజీ శాసనసభ్యులు శేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన నూతనంగా ఎన్నికైన బిఆర్ఎస్ పార్టీ సర్పంచుల సన్మానం మరియు ఆత్మీయ సమావేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) హాజరయ్యారు యాదాద్రి భువనగిరి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా గెలిచిన సర్పంచ్ ల ను ఘనంగా సన్మానించారు, తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష - శ్రీనివాస్ నీ శాలువాతో సత్కరించి, జ్ఞాపకను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు పార్టీ అధ్యక్షులు క్యామ మల్లేష్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, తుంగతుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్, నకరేకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మునుగోడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మరియు పార్టీ జిల్లా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, జిల్లా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం

**జిహెచ్ఎంసి ఎన్నికలలో**
**ఉద్యమకారులకు బి ఆర్ ఎస్ పార్టీ తగిన ప్రాధాన్యం కల్పించాలి**

**అధిష్టానాన్ని కోరిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు,**
**మలిదశ ఉద్యమకారుడు గొరిగే ప్రదీప్ కురుమ**



ఎల్బీనగర్ 18 డిసెంబర్ తెలంగాణ రాష్ట్ర సాధనలో బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కెసిఆర్ కు ఉద్యమంలో బాసటగా నిలిచిన మలిదశ ఉద్యమకారులకు జిహెచ్ఎంసి ఎన్నికలలో తగిన ప్రాధాన్యత కల్పించాలని హయత్ నగర్ డివిజన్ బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు, మలిదశ ఉద్యమకారుడు గొరిగే ప్రదీప్ కురుమ విజ్ఞప్తి చేశారు. హయత్ నగర్ డివిజన్ కు చెందిన మలి దశ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనం లో మలి దశ ఉద్యమ కారుడు గొరిగే ప్రదీప్ కుర్మా ఆధ్వర్యం లో సాయి కాలనీ తెలంగాణ బ్యాంకెట్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా మలిదశ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గొరిగి ప్రదీప్ కుర్మా మాట్లాడుతూ రాబోయే కాలంలో ఉద్యమ కారులకు పూర్తి అండ దండలు బి ఆర్ ఎస్ పార్టీ తరుపున ఉంటాయని, పార్టీ పెద్దలతో మాట్లాడి ఉద్యమకారుల ఆకాంక్షలు నెర వేర్చడానికి పూర్తి బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. రాబోయ్ జిహెచ్ఎంసి ఎన్నికలో బి ఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్ టికెట్ ఉద్యమ కారులకు అధిష్టానం ఇచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమ నాయకులుకాటేపాక స్కైలాబ్, వస్పరి బలరాం కూర్మ, దేగల రాకేష్, గోపాల్, వర లక్ష్మీ, అరుపుల దేవి ప్రసాద్, దూబాక సురేష్, రాజు నాయక్, శ్రీ రాములు, కిమిడి రామ్ కూర్మ, గంగని కిరణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా విజయం సాధించిన లోడే రఘు

### సత్కరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 18( వార్త మిర్రర్):నిన్న జరిగిన స్థానిక ఎన్నికల్లో సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా డీఎస్పీ పార్టీ మద్దతుతో బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లోడే రవి (రఘు) గౌడ్ పత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి బెల్లంకొండ నర్సింహ పై 95 ఓట్ల మెజారిటీతో విజయం సాధించడంతో లోడే రఘు నీ మర్యాద పూర్వకంగా కలిసి పూల మాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం కైసర్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసి ప్రజా నాయకుడిగా ఉంటూ ప్రజలకు కావాల్సిన సంక్షేమ పథకాలు పార్టీలకి అతీతంగా ప్రతి ఒక్కరికి అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మాజీ సెక్రటరీ మహ్మద్ జానీ,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదగిరి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం వెంకయ్య,భువనగిరి ఫేరోజ్ భాయ్,మహ్మద్ ఆదిల్,తదితరులు పాల్గొన్నారు.



## బి.ఆర్.ఎస్ పార్టీలోనే ఉన్నానని నిరూపించుకోండి...

### శేరిలింగంపల్లి ఎమ్మెల్యేకు పార్టీ శ్రేణుల సవాల్.....





చందా నాగర్ వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే రాజకీయ వైఖరిపై స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు తీవ్రంగా స్పందించారు. ఎమ్మెల్యే ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారనే విషయంపై స్పష్టత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతా రెడ్డి, సామ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ భవన్‌లో ఈనెల 21వ తేదీన కేసీఆర్ అధ్యక్షతన జరిగే పార్టీ సమావేశానికి ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ కండువా కప్పుకొని హాజరుకావాలని కోరారు. ఒకవేళ హాజరు కాకపోతే, ప్రజలు ఆయనను పార్టీలో ఉన్నారని ఎలా నమ్ముతారని వారు ప్రశ్నించారు. ?గజులరామారం సర్వే నంబర్ 307, శంపిగూడ సర్వే నంబర్ 57 లోని భూములను కాపాడుకోవడానికే ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరారని ప్రజలు భావిస్తున్నారని వారు ఆరోపించారు.కుకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు తనపై వచ్చిన ఆరోపణలపై విచారణ కోరినట్లుగానే, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే కూడా తనపై వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం మరియు విజిలెన్స్ ద్వారా విచారణ కోరి తన నిజాయితీని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరానని చెప్పడం ప్రజలను మోసం చేయడమేనని వారు విమర్శించారు. ఒకవేళ ఎమ్మెల్యే గారు బి.ఆర్.ఎస్ పార్టీలో లేనట్లయితే, వెంటనే తన పదవికి రాజీనామా చేసి మళ్ళీ ప్రజల తీర్పు కోరాలని బి.ఆర్.ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజలు తమ ఓటు ద్వారా ఇచ్చిన అధికారాన్ని గౌరవించాలని, లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో శేరిలింగంపల్లి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీకాంత్, రవి యాదవ్, రోజా, సంగారెడ్డి, వాలా హరీష్,మిద్దల మల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్,శ్రీకాంత్, గోకరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఏ పార్టీలో ఉన్నారో.. చెప్పే దమ్ము ఉందా..?

### స్పీకర్ తీర్పుపై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : కాంగ్రెస్ ప్రభుత్వంపై శేరిలింగంపల్లి యువ నేత, భారాస సీనియర్ లీడర్ రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగంను పట్టుకొని తిరుగుతారని, రాజ్యాంగ స్ఫూర్తి అని చెబుతారని, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంటే చూస్తూ ఊరుకోవడం ద్వంద నీతికి పరాకాష్ట అన్నారు. ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని తెలిపారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ లపై స్పీకర్ తీర్పుపై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం స్థానిక నేతలతో కలిసి సమావేశం అయ్యారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై పోరాడుతామన్నారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారారని రాష్ట్రంలోని ఏ ఒక్కరిని అడిగినా చెబుతారన్నారు. శేరిలింగంపల్లిలో భారాస నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరింది వాస్తవం కాదా..? అని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని ప్రశ్నించారు. దమ్ముంటే ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు చెప్పాలని సవాల్ చేశారు. భారాసలో ఉన్నట్లుగా చెప్పుకునే ధైర్యం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఉందా..? అని మండిపడ్డారు. ప్రజలు పిచ్చోళ్లు కాదని, అన్ని గమనిస్తున్నారని వెల్లడించారు. శేరిలింగంపల్లిలో అరికెపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరింది నిజామా..? కాదా..? చెప్పాలన్నారు. పార్టీలు మారే ఊసరవెళ్లల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రవీందర్ యాదవ్ సూచించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజా పోరాటాలు చేస్తామని, రానుంది భారాస ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి మాజి ప్రధానకార్యదర్శి గంగారాం సంగరెడ్డి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ బి సి నాయకులు ముద్దంగుల మల్లేష్ యువజన నాయకులు గణేష్ రెడ్డి విద్యార్థి నాయకులు రాజు యామలవలస, వసంత్ నాయుడు, నవీన్ రెడ్డి,పవన్ యాదవ్, కోటేష్,జస్వంత్, వరుణ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# సిపిఎస్... ఓపిఎస్ సమస్యలపై మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన ఓయూ ఉద్యోగ సంఘాల నేతలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 18... ఓయూ ఆచార్య. జి. మల్లేశం ఆధ్వర్యంలో ఓయూ లోని మూడు సంఘాల నాయకులు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ మంజూరు చెయ్యాలని, అలాగే దీర్ఘ ఖాళీకంగా పరిష్కారం కానీ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం సమస్య ను వివరించడం జరిగింది. ఈ పై విశయాల పై మంత్రి స్పందిస్తూ, తప్పకుండ హెల్త్ కార్డ్స్ ఇప్పిస్తానని, అలాగే ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అంబులెన్సు మంజూరు చేస్తానని, సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్థిక శాఖ కార్యదర్శి తో మాట్లాడి ఉద్యోగుల కాంట్రిబ్యూటరీ పెన్షన్ సమస్య పరిష్కరిస్తానని కచ్చితమైన హామీ ఇవ్వడం జరిగింది. ఈ భేటీ కి కీలక పాత్ర పోషించిన ఆచార్యులు జి.మల్లేశం, సిహెచ్ శ్రీనివాస్, సరస్వతమ్మ, చలమల వెంకటేశ్వర్లు తదితరులు మూడు సంఘాల తరపున ప్రత్యేక కృజ్ఞతలు తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో ఎన్జీవోస్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షులు ఖదీర్ ఖాన్, ప్రధాన కార్యదర్శి బి. వెంకటేష్, టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజారావు, ప్రధాన కార్యదర్శి అక్బర్ బేగ్,ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పవన్, ప్రధాన కార్యదర్శి మొయిజుద్దీన్ అప్సర్, తో పాటు సెక్రెటరీ రాజేష్, మహేశ్వర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సాయి బాబా ఆలయ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.....



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం, గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ లో గల సాయి ఐశ్వర్య కాలనీలో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సరం సందర్భంగా రూపొందించిన శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ క్యాలెండర్‌ను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆలయ పూజారులు ప్రత్యేక అర్చనలు నిర్వహించి స్వామి ఆశీర్వచనాలు అందజేశారు.శిరిడీ సాయిబాబా బోధనలు సర్వమానవాళికి ఆదర్శమని, శ్రద్ధ సబూరి అనే సాయిబాబా సందేశం నేటి సమాజానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు.ఆలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా, సామాజిక ఐక్యత, సేవాభావాన్ని పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తున్నాయని అన్నారు.ప్రాంత ప్రజల శ్రేయస్సు,శాంతి, సుఖసంతోషాలతో నిండిన జీవితం కోసం సాయిబాబా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ, ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కల్పనకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ బొంత వెంకట నరసింహ మూర్తి,కార్యదర్శి భిక్షాల రావు, కోశాధికారి ఫణి కిషన్,ఆలయ కమిటీ సభ్యులు రమణి, విశాలాక్షి, సదానంద్, బండ రామ రెడ్డి, అశోక్ రాజు, మహేష్, ముక్తేశ్వర రావు, సుబ్రమణ్యం, ఫణీంద్ర, అశోక్, సత్య నారాయణ, సీనియర్ నాయకులు వసంత కుమార్ యాదవ్, ఈశ్వరయ్య,అరుణ్, తిరుపతి, రాజు, శ్రీను, గోవింద్,ఆలయ కమిటీ సభ్యులు,కాలనీ పెద్దలు, భక్తులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న నరేంద్ర మోడీ

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య



ప్రత్యేక ప్రతినిధి ( వార్త మిర్రర్) డిసెంబర్ 18 :కాంగ్రెస్ పార్టీ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీ పై లోక్ సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ పై నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్లుగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై అక్రమాలపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టి బిజెపి కార్యాలయం ముట్టడికి బయలుదేరే సందర్భంలో పోలీసులు అక్రమ అరెస్టులు చేసి యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి భారతదేశానికి స్వాతంత్రం తెచ్చి ప్రాణ త్యాగాలు చేసి దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్న గాంధీ కుటుంబాన్ని దోషులుగా చిత్రీకరించడానికి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ఈడి సిబిఐ ఈసీని అడ్డుపెట్టుకొని ఈదేశం కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబ సభ్యులైన శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీని నేషనల్ హెరాల్డ్ కేసులో ఈరోజు చార్జి షీట్ వేయడాన్ని చాలా దురదృష్టకరం రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీకి బిజెపి కేంద్ర ప్రభుత్వానికి దేశ ప్రజలంతా సరైన బుద్ధి చెప్తారని గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసి దేశం కోసం సర్వత్యాగాలు చేసి కుటుంబాన్ని ఈరకంగా మీచేతిలోకి రాజ్యాంగాన్ని తీసుకొని మీ చేతిలోకి ఈడి ఈసి సిబిఐ ప్రజాస్వామ్య పద్ధతిలో చట్టాలను అమలు చేసే వాళ్లను మీ చేతిలో పెట్టుకొని గాంధీ కుటుంబాన్ని బదలాం చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు మీరు చేసే యొక్క ప్రయత్నం కూడా దేశ ప్రజలను నమ్మరని బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు చేయాలి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలినీ శ్రీమతి సోనియా గాంధీ గా లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గా పోరాడుతూ ఉంటే బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలో భాగంగా గత పది ఏళ్ల నుండి నేషనల్ హెరాల్డ్ కేసును అడ్డుపెట్టుకొని ఈ విధమైన చర్యలు చేస్తే భారతదేశంలో ఉన్న పౌరులందరూ వ్యతిరేకిస్తున్నారు. ఈరోజు నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత నిరుద్యోగం పెరిగిపోతూ సామాన్య ప్రజలకు నిత్యావసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి మతాన్ని అడ్డుపెట్టుకొని కులాన్ని అడ్డుపెట్టుకొని మోడీ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారు ఈరోజు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ సైనులు చేస్తున్న ధర్నాలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లాలో బిజెపి కార్యాలయం ముట్టడి చేస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ బర్రె జహంగీర్ తంగేళ్లపల్లి రవికుమార్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు కూర వెంకటేష్ పడిగెల ప్రదీప్ ఈరపాక నరసింహ దర్గాయి హరిప్రసాద్ పిట్టల బాలరాజ్ శివకుమార్ రాచమల్ల రమేష్ మంచి కంటి కృష్ణమూర్తి బీస్కుంట్ల సత్యనారాయణ చిన్నగారి బాలరాజ్ తదితరులు పాల్గొనడం జరిగింది

# పోరాడి సాధించుకున్న కుషాయిగూడ డివిజన్

### ఫలించిన ఐక్య పోరాటం.. అన్ని పార్టీలు,స్థానికుల కృషి ఫలితం

### తప్పుదారి పట్టిస్తున్న బొంతుకు బుద్ధి చెబుతాం లికలెక్షన్ల రా రాణి బొంతు శ్రీదేవి



కాప్రా, వార్త మిర్రర్, డిసెంబర్ 18 : జిహెచ్ఎంసి 16వ డివిజన్ కుషాయిగూడ పేరు దాదాపు ఖరారు అయింది. కుషాయిగూడ 16 వ డివిజన్ ఏర్పాటు పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.జిహెచ్ఎంసి డివిజన్ ల పునర్విభజన ప్రకటన వెలువడిన రోజు నుంచి కుషాయిగూడ కాలనీల కుటుంబాలు చేసిన ఆందోళనలతో డివిజన్ ఏర్పాటు దాదాపు ఖరారు అయిన సందర్భంగా గురువారం కుషాయిగూడ బస్ స్టాండ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులు మాట్లాడారు. ఐదారు రోజులపాటు మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రజా ప్రతినిధులు నాయకులు చేసిన పోరాట ఫలితమే 16వ డివిజన్ గా కుషాయిగూడ పేరు అని ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి అన్నారు. కుషాయిగూడ ప్రాంతం అంటే ఒక బ్రాండ్ అని, కుషాయిగూడ పేరుతో ఎన్నో సంస్థలు ఉన్నాయన్నారు. డిలిమిటేషన్లో మొదటగా చక్రిపురం డివిజన్ పేరు ప్రకటించటంతో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వచ్చిందని వారు వివరించారు. స్థానికులంతా పెద్ద ఎత్తున పోరాటం చేస్తే స్థానిక కార్పొరేటర్ ఏమాత్రం మద్దతు తెలుపకుండా కుట్రలు కుతంత్రాలు చేసి ఇప్పుడంతా తానే చేశానని చెప్పడం సిగ్గుచేటు అని విమర్శించారు. స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి వ్యవహార శైలి పై స్థానికులు కక్కారు. చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కలెక్షన్ల రా రాణి అని బొంతు శ్రీదేవి అని బాధితులు వేదికపై వారి గోడును వెల్లబోసుకున్నారు.80 గజాల స్థలంలో ఇల్లు కట్టుకుంటున్న గుడిలో అర్చకత్వం నిర్వహించే పురోహితులను సైతం వదలకుండా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి లక్షల రూపాయలు కప్పం రూపంలో వసూలు చేశారన్నారు.లక్ష్మీనరసింహ కాలనీలో ఇల్లు కట్టుకుంటున్న పేద యాదవ కుటుంబం తన కులానికి చెందిన వ్యక్తినని కూడా చూడకుండా అతని నుంచి కూడా దాదాపు 70 వేల రూపాయలు వసూలు చేశారన్నారు. ఎమ్మెల్యే సైతం చెప్పినా సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకుంటే బొంతు శ్రీదేవికి పదివేల రూపాయలు ఇస్తే గాని ఫైల్ మూమెంట్ కాలేదని ఇందిరా నగర్ కాలనీ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు సారా అనిల్ ముదిరాజ్ విమర్శించారు. ఎన్నికల సందర్భంగా శివ సాయి నగర్ కాలనీ లోని సాయిబాబా దేవాలయ అభివృద్ధి కోసం 15 లక్షల రూపాయలు చెక్కును ఇచ్చి గెలిచిన తర్వాత మాట నేటికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని చర్లపల్లి అధ్యక్షుడు ఎంపల్లి పద్మా రెడ్డి వేదికపై ధ్వజమెత్తారు. డివిజన్లో జరిగిన ప్రతి నిర్మాణం వద్ద కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అనుచరులు వసూళ్లకు పాల్పడిన తీరని బాధితులు వివరించారు. ఇకనైనా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కుట్రలు కుతంత్రాలు చేయడం మానేయకపోతే రేపటి నుంచి కుషాయిగూడ కాలనీలలో చాయిపే చర్చ కార్యక్రమంతో ముందుకు సాగుతూ ఆమె అవినీతి బండారాన్ని సాక్షాధారాలతో బయటపెడతామని స్థానికులు నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్, చల్లా ప్రభాకర్, పాండాల శివకుమార్ గౌడ్, నాగార్జున నగర్ అధ్యక్షులు యావపురం రవి, సారా అనిల్ ముదిరాజ్, వైష్ణవి ఎంక్లేవ్ అధ్యక్షులు గంప కృష్ణ, సాయి నగర్ అధ్యక్షులు సారా వినోద్ ముదిరాజ్, జనార్ధన్ పిట్టల రాజు వాసుదేవ్ ఎస్ ఏ రహీం తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్రభ్యర్థిగా పోటీ చేసి 10వ వార్డులో 27 ఓట్ల మెజార్టీతో గెలుపు

డిండి డిసెంబర్ 18 ర

వార్తా మిర్రర్::డిండి మండలం గోనబోయిన పల్లి గ్రామానికి చెందిన పాలె రాజుకి పార్టీలు టికెట్ ఇవ్వకుండా మోసం చేసిన గాని ప్రజల పట్ల ఉన్న విశ్వాసంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి అధికార ప్రతిపక్ష పార్టీలకు ముచ్చేమటలు పట్టించి 27 ఓట్ల మెజారిటీతో పదో వార్డు స్వతంత్రం అభ్యర్థిగా గెలుపొందారు.నా మీద నమ్మకం వుంచి ఓటు వేసి గెలిపించిన నా వార్డు ప్రజలకు మరియు గ్రామ ప్రజలకు ఈ సందర్భంగా నా ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలియజేశారు.





## కొండ భీమనపల్లి సర్పంచును సత్కరించిన మిత్రబృందం

దేవరకొండ డిసెంబర్ 18 వార్తా మిర్రర్:

దేవరకొండ మండలం లో మేజర్ గ్రామపంచాయతీ అయిన కొండ భీమనపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి భారీ మెజారిటీతో గెలుపొందిన కొండ్రెడ్డి శ్రీను ను వారి మిత్రబృందం గురువారం నాడు వారి స్వగృహంలో ఘనంగా సత్కరించారు. అనంతరం సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన శ్రీను వారి బృందం కేకును కట్ చేసి శ్రీనుకు శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా గ్రామ అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్లాలని గ్రామానికి వారి సేవలు ఎల్లప్పుడూ అందించాలని దేవరకొండ మండలంలో కొండ బీములపల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని వారి స్నేహితులు కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు శ్రీను తల్లిదండ్రులు కొండ్రెడ్డి రాములు పద్మ, చేరుపల్లి రాజేష్, చెరుపల్లి పరమేష్, కటికం ప్రవీణ్, మారోజు సైదాచారి, కాసోజు లక్ష్మణాచారి,అందుగుల శ్రీకాంత్, ఉడుత సైదులు యాదవ్,ఎర్ర తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన సర్పంచ్ కు రైతు ఉత్పధక కంపని ఆధ్వర్యంలో ఘన సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 18జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్ ను రైతు ఉత్పధక కంపని లిమిటెడ్ ఆధ్వర్యంలో గురువారం రోజున ఘన%శీ%గా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ అత్తినేని శంకర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామం లో అభివృద్ధి పనులు చేసుకుంటూ గ్రామాన్ని అన్నివిధాలా తీర్చిదిద్దడం, మీ వలన గ్రామం అన్నివిధాలా గ్రామం అభివృద్ధి చెందాలని భగవంతుడు మీకు అట్టి శక్తిని ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు తిరుమల శంకర్, మెక్కొండ రాంరెడ్డి, పుప్పాల రాజరెడ్డి, బొజ్జ దేవేందర్ రావు, ఓరుగంటి రాజలింగం, సీఈఓ కొల్లూరి రాకేష్, కట్ట రాజేష్, ఆకుల నర్సరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాటికోల్ సర్పంచ్ చామల విజయ్ విజయ దుందుభి

### దేవరకొండ నియోజకవర్గం లో 698 ఓట్లభారీ మెజారిటీతో గెలుపు

### ప్రజల కోసం పనిచేసే నాయకున్ని ప్రజలు స్వాగతించారు



దేవరకొండ డిసెంబర్ 18 వార్తా మిర్రర్::ప్రజల కోసం పనిచేసే నాయకున్ని ప్రజలు తప్పక ఓటు వేసి ఆదరించి గుర్తిస్తారనడానికి ఉదాహరణనే తాటికోలు సర్పంచ్ యువకుడు విద్యావంతుడు మేధాసంపన్నుడు చమల విజయ్ గెలుపు. దేవరకొండ మండలంలోని తాటి కోలు గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసి నిన్న జరిగిన ఎన్నికల్లో తన సమీప అభ్యర్థి పై 698 మెజారిటీ సాధించి విజయకేతనం ఎగురవేశారు. సాధారణంగా ఒక వ్యక్తిపై ఇంత ప్రజాభిమానాన్ని చూపించడం అరుదుగా కనిపిస్తుంది. ప్రత్యర్థులు ప్రలోభాలకు గురిచేస్తూ ఓటర్లను తమ వైపుకు తిప్పుకునే ప్రయత్నం చేస్తూ ఎన్నికల్లో ధన బాల కుల బలాలే ప్రావీణ్యంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక సామాన్య యువకుడు రెండువేలకు పైచిలుకు ఉన్న ఓటర్లను ఆసంతం సగానికి పైగా ఓటర్లను తన వైపుకు మళ్ళించడంలో విజయం సాధించారు . ప్రజలు నాయకులను ఎప్పుడూ ఎంత మెజారిటీతో ఎలా గెలిపించాలో భారతదేశ స్వాతంత్రం నుండి వస్తుంది. అలాంటిది కేవలం అభ్యర్థి తాను ప్రజలకు ఎలా సహాయ పడతాడో ఎలా సహాయ పడనో ఇకముందు ఎలా సహాయం చేస్తానో అన్న మూడు విషయాలను ప్రజల ముందు ఉంచి అందరి అభిమానాన్ని చూరగొని విజయం సాధించి ఆదర్శంగా నిలిచారు. ఆయన గెలుపును నేడు నియోజకవర్గంలో అన్ని పార్టీలు పునరా ఆలోచనలో పడ్డాయి. ప్రజా అభిమానం ముందు అన్నీ బలాదూర్ అంటూ కేవలం ఒక్కడే సాధించిన మెజారిటీని రేపటి అభివృద్ధి భవిష్యత్తుకు బాటలు వేస్తాయని విద్యావంతులు రాజకీయ నాయకులు మేధావులు విశ్వసిస్తున్నారు. ప్రజలు సైతం శభాష్ (వి)జయ్ అంటున్నారు.



## పంచాయతీ ఎన్నికలలో సంస్థాన్ లో కాంగ్రెస్

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 18 ( వార్త మిర్రర్)ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి సర్పంచ్ ఎన్నికలలో అఖండ విజయాన్ని కట్టబెట్టి నా సంస్థాన్ నారాయణపురం ప్రజలకు రైతులకు వ్యాపారస్తులు శ్రామికులకు మరియు వివిధ గ్రామాలలో గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుచు నాము. పంచాయతీ పల్లె పోరులో అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడం. హర్షించదగ్గ విషయమని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయుచున్న సంక్షేమ సామాజిక పథకాలు ఆరు గ్యారెంటీలు అత్యంత ప్రజాదరణ తో అమలవుతున్నట్టు అర్థమవుతుందని దీనికి ప్రజలు రైతాంగము కార్మిక కర్షకులు బ్రహ్మానందం పట్టడం అర్శించదగ్గ పరిణామం అని డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ఎన్నికైన సర్పంచులు గ్రామాలలో సుపరిపాలన అందించి ప్రజల మన్ననలు పొందాలని ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలని వెల్లడించారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామాలలో విజయవంతం అమలు చేసి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు సర్పంచులు బాధ్యతాయుతంగా వ్యవహరించి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. ఎన్నికలలో ఓటమిపాలైన వారు కృంగిపోవద్దని ప్రజలకు పార్టీకి సేవలు అందించాలని కోరారు.